స్వేచ్ఛ దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 15 । మే । 2024 । పేజీలు : 8


### అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వరల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

5వ రోజుకు చేరుకున్న బ్రహ్మోత్స వేడుకలు

అమ్మ వారికి పల్లకి సేవ

సాయం కాలం శేష వాహన సేవ



2 లో



# ప్లస్సా... మైనస్సా...!

### క్రాస్ ఓటింగ్ పై ఆరా ...

### గెలుపు ధీమాలో అభ్యర్థులు

### పోలింగ్ సరళిపై అభ్యర్థుల లెక్కలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 14, మేజర్ న్యూస్: ఎన్నికల ఫలితాలపై అందరి దృష్టి నెలకొంది. ఎక్కడ చూసినా ఎవరు గెలుస్తారనే చర్చ జరుగుతోంది. పోలింగ్ ముగిసినప్పటి నుంచే చర్చలు ఊపందుకున్నాయి. ఎవరు గెలుస్తారు... ఎవరు ఓడుతారు అని అటు రాజకీయ పార్టీలతో పాటు ఉమ్మడి జిల్లా ప్రజల్లో ఉత్కంఠ గా మారింది. హోరా హోరీగా సాగిన పోరులో ఎవరు విజేతగా నిలుస్తారననే దానిపై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే ఓటరు మిగతా 2లో..

### ఎక్కడ ఎన్ని ఓట్లు వస్తున్నాయో అంచనాలు

### ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూపు

### ఏ నలుగురు కూడినా ఎన్నికల చర్చే

---

## అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు

ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 69.66 శాతం పోలింగ్ నమోదు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి



2 లో



## దేశ సంపదను ప్రజలకు పంచుతాం

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

శ్రీ దత్తాత్రేయ శివపార్వతుల మూడవ వార్షికోత్సవానికి హాజరైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలను శేష వస్త్రాలతో సన్మానించిన: మంత్రి శ్రీధర్ బాబు

2 లో

## 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నా

ప్రజలను ప్రలోభ పెట్టినా కూడా వాళ్లు నా వైపే ఉన్నారు

అమెరికా, హైదారాబాద్, బెంగళూరు నుండి వచ్చి నాకు ఓటేశారు

నన్ను చూస్తే కాంగ్రెస్ వాళ్ల వెన్నుల్లో వణుకు పుడుతుంది

మోడీని బలపర్చడానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్

8 లో





## అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వరల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 14, మేజర్ న్యూస్ : వరంగల్ లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వర ల కళ్యాణ బ్రహ్మో త్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నాటికి బ్రహ్మోత్సవాలు 5వ రోజు కు చేరుకున్నాయి. ఉదయం అమ్మ వారికి నిత్యాహినకం నిర్వహించి తదుపరి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మ వారికి పల్లకి సేవ సాయంకాలం శేష వాహన సేవల పై అమ్మ వారికి ఊరేగింపు నిర్వహించారు. పల్లకి సేవలో సేవింప బడుతున్న అమ్మ వారిని దర్శించిన వారికి సమస్త భోగాలు సమకూరుతాయని ప్రజలు వారికి బ్రహ్మ రథం పడుతారని అర్చకులు తెలిపారు. శేష వాహనం పై సేవింపబడుతున్న అమ్మ వారిని దర్శించిన వారికి కుండలిని శక్తి జాగృతమై సకల సిద్దులు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్రమాలకు హనుమకొండ జిల్లా నాయి బ్రహ్మణ సంఘం వారు వేదాతలుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ , హనుమకొండ జిల్లా నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు నాగవెల్లి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు

ములుగు, సూర్యప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, మహబూబాబాద్ ఎస్టి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ములుగు శాసనసభ నియోజకవర్గంలో 69.66 శాతం పోలింగ్ జరిగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. ఏజెన్సీ, తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. మొత్తం 2,33,191 మంది ఓటర్లకు గాను 1,62,443 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 83,337 ఉండగా, పురుష ఓటర్లు 79,097 మంది, ఇతరులు 09 మంది ఓటు వేశారని అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 65.94 శాతం పోలింగ్ నమోదు గాక ఈ ఎన్నికల్లో 69.66 శాతం నమోదు అయినట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గం పరిధిలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసినదని, ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటి కప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను అభినందించారు.

# ప్లస్సా...మైనస్సా....

మొదటి పేజీ తరువాయి..

తీర్పు బ్యాలెట్ బాక్స్లల్లో నిక్షిప్తమైంది. ఓట్ల లెక్కింపు నకు సమయం ఉండడంతో ఆ బాక్సుల్లోని తీర్పును అంచనా వేయడంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఒక వైపు అనుమానం... మరో వైపు ధీమాతో ఉత్కం ఠ భరిత క్షణాలను ఎదుర్కొంటున్నారు.పోలింగ్ ముగిసిన సాయంత్రం నుంచే ఆయా పార్టీల అభ్యర్థులు, నాయ కులు, కార్యకర్తలు గెలుపోటములపై బేరీజు వేసుకుంటున్నారు. ఏ పోలింగ్ బూత్‌లో ఎన్ని ఓట్లు వస్తాయి.... మిగితా పార్టీలకు ఎన్ని ఓట్లు పడతాయి.. .స్వతంత్రులు ఏమైనా ఓట్లు చీలుస్తారా... అక్కడ మనకు ప్లస్సా...మైనస్సా ఇలాంటి లెక్కలు వేస్తున్నారు. ఎన్నికల సంగ్రామం నుంచి కొంత సేద తీరినట్టే తీరి ... మరో పక్క ఇంటికి వచ్చే నాయకులు, కార్యకర్తల నుంచి పోలింగ్ బూత్‌ల వారీగా పరిస్థితిపై విశ్లేషణ చేసు కుంటున్నారు. మండలం, గ్రామం , పట్టణం ఇలా అన్నీ స్థాయిలో పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి.. ఇతర పార్టీ లకు ఎన్ని ఓట్లు పడవచ్చు.. మన పరిస్థితి బాగుందా ... లేదా ... ఇలా లెక్కల్లో మునిగితేలారు. ఓటర్లు ఎటు ఓటు వేశారనే దాన్ని బట్టి సమాలోచనలు చేస్తున్నారు. ఒక్కో ప్రాంతంలో ఓట్లు పడిన తీరు పై ఇప్పటికే అంచనాకు వచ్చారు. అయితే ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎవరికి లాభం చేకూరుస్తుంది. ఎవరి విజయావకాశాలను దెబ్బ తీస్తుందనే లెక్కలు వేసే పనిలో పడ్డారు.

### క్రాస్ టెన్షన్...

అభ్యర్థుల్లో క్రాస్ టెన్షన్ నెలకొంది. శాసన సభ నుంచి లోక్ సభ ఎన్నిక లకు వచ్చే సరికి ఓటర్ల నాడి మారుతోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. శాసన సభ ఎన్నికలలో పోలిస్తే లోక్ సభ ఎన్నికల్లో ఓటర్ల ఆలోచన సరళి చాలా భిన్నంగా ఉందని దీంతో క్రాస్ ఓటింగ్ కు అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకుల పేర్కొంటున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ భారీగా జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. పార్టీలో కొనసాగుతన్న వ్యక్తులే ఈసారి పక్క పార్టికి ఓటు వేసి పక్క క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పైగా తాను తమ పార్టీకే వేసినట్లు విస్తృతంగా ప్రచారం చేస్తుండడంతో క్రాస్ ఓటింగ్ వల్ల ఈసారి పలితాలు మారుతాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అదికాకుండా చేరికల వల్ల క్రాస్ ఓటింగ్ జరిగినట్లు వార్తలు వస్తున్నాయి.

### గెలుస్తామంటూనే గుబులు...

ఓ వైపు అభ్యర్థులు తామే గెలుస్తామనిపైపైకి ధీమా వ్యక్తం చేస్తున్నా లోలోపల మాత్రం గుబులు చెందుతున్నట్లు తెలిసింది. నాయకులు, కార్యకర్తలు, అనుచరులకు మనమే గెలుస్తామని ధైర్యం చెబుతూనే ఇతర మార్గాల ద్వారా పోలింగ్ సరళి ని తెలుసు కుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు సెగ్మెంట్‌లో కొందరు అభ్యర్థులకు తమ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారానికి , ఇతర వ్యక్తులు, మార్గాల ద్వారా తెలుసుకుంటున్న సరళికి పొంతన కుదరక పోవడం పై ఆరా తీస్తున్నారు. అదికాకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు , ముఖ్య అనుచరుల నుంచి సేకరించిన సమాచారమే కా కుండా పలు సంస్థలు చేసిన సర్వే ఫలితాల పై ఆరా తీస్తున్నారు.

### గెలుపు ఓటములపై చర్చోపచర్చలు...

అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఏ నలుగురు కలిసినా రాజకీయచర్చే కొనసాగుతోంది. గతంలోకి భిన్నంగా ఈసారి ప్రజా తీర్పు ఉంటుందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రచారం సాగుతుంది. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయనని దాని పై ఆరా తీస్తున్నారు. ప్రచారాలు, పోటా పోటీగా జరిగిన సందర్భంలో గెలుపు ఓటము లపై ఆయా పార్టీలనేతలుబెట్టింగ్‌లుకాస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# దేశ సంపదను ప్రజలకు పంచుతాం



## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

కాటారం, మే 14, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నీ శ్రీ దత్తాత్రేయ, శివ పార్వతి, గణపతి ఆదిత్య నందికేశ్వర భక్తాంజనేయ ఆలయ మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు విజయ రమణ రావు, మక్కన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి మంత్రి శ్రీధర్ బాబు శేష వస్త్రాల తో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. శ్రీ దత్తాత్రేయ శివపార్వతుల ఆలయాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నందున దేశ ప్రజలు ఇండియా కూటమిని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు గ్యారెంటలను అమలు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ తర్వాత మరో రెండు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మల్హార్ రావు, రాణి బాయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా మండల అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరీ రమేష్, అప్పం కిషన్, దేవన్ నాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి గినుమతి జన్తానై..!?

**ఇటుక బట్టీలో సాగుతున్న ఇష్టారాజ్యం... అనాధికారంగా బొగ్గు ,విద్యుత్ వినియోగం**

**ఫిర్యాదులో ఉన్న... పట్టించుకోని అధికార యంత్రాంగం**

**ఐదు మండలాల్లో మాఫియాను తలపిస్తున్న ఇటుక దందా**

**ఇటీవలే విలాసాగర్ లోని ఇటుక బట్టీలపై సింగరేణి సెక్యూరిటీ అధికారుల దాడులు**

**గుర్తించిన 50 టన్నుల బొగ్గు నిల్వాలు.చర్యలకు కాలయాపన..?**









కాటారం, మే 14, మేజర్ సూర్య న్యూస్: ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు యదేచ్చగా ఇసుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. పేద ప్రజల అమాయక తత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకొని విలువైన సాగు భూములను ఈస్త్రాజ్యంగా సాగు భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా మాఫియాను తలపిస్తుంది. ప్రధానం గా కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఈ దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నిర్ణీత ధర అంటూ ఏమి లేక అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే అనుమతులు తీసుకొని వాడాల్సిన విద్యుత్, బొగ్గు అణాధికారికంగా వాడుతున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా బొగ్గు వాడుతున్నట్లు పక్క సమాచారం మేరకు సింగరేణి సెక్యూరిటీ అధికారులు దాడులు చేసి బొగ్గు నిల్వలను ఈటీవీలో గుర్తించడం వారి అక్రమ దందాకు అద్దం పడుతుంది

### నిబంధనలకు విరుద్ధంగా...

ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అను మతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయితీ తీర్మానం కూడా తప్పనిసరిగా పంచాయితీ తీర్మానం కూడా తప్పనిసరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. అయితే అవే వీ పట్టించుకోకుండా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభా లు గడించుకునే ఉద్దేశంతో కొందరు వ్యాపారులు ఇటుక పట్టిలను ఏర్పాటు చేస్తున్నారు. చెరువులు, కుంటలు, కాల్వలకు సమీపంలో బట్టీల ను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొడుతున్నారు. ఇటుక తయారీకి అను వైన మట్టిని సమీప చెరువులలో సైతం ఇస్తారా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులను కూడా ఎగర వేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి...

### అధికారుల కనుసన్నల్లోనే...

ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే అక్రమ దందాను సాగిస్తున్నట్లు ఆరోపణలు బాహటంగానే వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్ శాఖ ప్రత్యేక అనుమతులు పొందిన తర్వాతనే విద్యుత్ను వాడుకోవాల్సి ఉంటుంది. అలాకాకుండా స్థానికంగా విధులు నిర్వర్తించే విద్యుత్ శాఖ సిబ్బందికి మామూలు ఎరచూపి ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు సింగరేణి నుంచి అక్రమంగా బొగ్గును ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఇటుక బట్టీలకు బొగ్గు అవసరాలు ఎక్కువగా ఉండటంతో అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణాలు ఎక్కువగా అవుతుండడంతో ఇటుకకు డిమాండ్ పెరిగింది. దీంతో ఇటుక తయారీకి అవసరమైన బొగ్గు అవసరాలు పెరిగాయి. బట్టీల్లో ఇటుకలను కాల్చేందుకు బొగ్గును వినియోగిస్తుంటారు. సాధారణంగా కర్ర బొగ్గును వినియోగించుకోవాల్సిన ఇటుక బట్టీల యజమానులు కలప బొగ్గు కష్టంగా ఉండడంతో సింగరేణి బొగ్గును ఎక్కువగా వినియోగిస్తున్నారు. అక్రమ మార్గాన తక్కువ ధరకు సింగరేణినీ బోల్తా కొట్టించి వారి దందా ను సాఫీగా సాగిస్తున్నారు...

### ఇటీవల వెలుగులోకి అక్రమ బొగ్గు నిల్వ...

ఇటుక బట్టీలకు తరలించిన అక్రమ బొగ్గు ఇటీవల కాలంలో వెలుగు చూసింది. కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలో అక్రమ బొగ్గు నిల్వలు ఉన్నాయని పక్క సమాచారంతో సింగరేణి సెక్యూరిటీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 50 టన్నుల బొగ్గు నిల్వలను గుర్తించారు. సదారు ఇటుక యజమాని పొంతనలేని సమాధానాలు చెప్పడంతో బొగ్గు ఎక్కడ నుంచి వచ్చిందన్న విషయాన్ని కనుక్కునేందుకు శాంపిల్స్ తీసుకెళ్లారు. ఈ సంఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్న ఇంకా చర్యల కైతే ఉపక్రమించలేదు. సింగరేణి లోని కొంతమంది ప్రోత్సాహం సదరు ఇటుక బట్టి యజమానికి ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్రమంగా నిల్వ ఉన్న సింగరేణి బొగ్గు విషయమై చర్యలు తీసుకుంటారా... లేదా మామూలుగా తీసుకొని వదిలేస్తారా అనే ప్రశ్న ఉత్పన్న మవుతుంది. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో ఇదే తంతు కొనసాగుతూ ఉండగా అటు విద్యుత్తు.. ఇటు బొగ్గు అణాధికారిక నిల్వలు మరిన్ని బయటపడే అవకాశం ఉందని. అదిశక ఉన్నత అధికారులు దృష్టి సారించి తనిఖీలు చెయ్యాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తం అవుతుంది....

---

## సనాతన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి

**విశాఖ పీఠాధిపతి లిత గాయత్రి మాతాజీ**

చిట్యాల, మే 14 మేజర్ న్యూస్: సనాతన హిందూ ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, యోగ గురు, మండలాదీశ్వర్ విశాఖపట్నం లలిత గాయత్రి మాతాజీ అన్నారు. మంగళ వారం జూకల్ గ్రామంలో హను మాన్ సేవా సమితి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మాలధారణ కార్యక్ర మానికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా లలితా గాయత్రి మాతాజీ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత జీవితముతో జీవించాలని యోగ శాలలు, గోశాలలు, గాయత్రీ మాత విగ్రహాలు నిర్మించేందుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు. హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. గత 23 సంవత్సరాలుగా సాయిరెడ్డి స్వామీజీ ఆంజనేయ దీక్ష మాలతో నిత్యం దైవ కార్యక్ర మంలో పాల్గొంటూ భక్తులకు సేవలు అందిం చడం అభినందనీయమన్నారు. స్వాములు భారతదేశంలో చాలా మంది ఉంటే మత మార్పిడిలు ఉండవన్నారు. హిందూ ధర్మం కోసం పని చేస్తున్న సాయిరెడ్డికి సాయి ఆనంద సరస్వతిగా పేరు నామకరణం చేశారు. జూకల్ హనుమాన్ సేవా సమితి హనుమాన్ గాయత్రి పీఠంగా లలిత గాయత్రీ మాత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆనంద సరస్వతి స్వామీజీ, భక్తులు పాల్గొన్నారు.



## ఓటర్ల కు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,**

**నియోజకవర్గ కన్వీనర్ తక్కెల్లపెల్లి రవీందర్ రావు**



నర్సంపేట : మే 14 మేజర్ న్యూస్ (సూర్య ):ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మెజార్టీ కోసం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సారధ్యంలో నిరంతరం శ్రమించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజా ప్రతి నిధులకు, పార్టీ సీనియర్ నాయకులకు, మహిళలకు, విద్యా ర్థులకు, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియో గించుకున్న ప్రతి ఓటరు మహాశయులకు, పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కెల్లపెల్లి రవీందర్ రావు పేర్కొన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం సౌకర్యాలు కల్పించిన రెవెన్యూ, పోలీసు,ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన అభినందనలు తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### సంఘ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు



ఖానాపూర్ మే 14, సూర్య న్యూస్: ఖానాపురం మండలం ఐనపెల్లిలో హరితమిత్ర రైతు పొదుపు పరపతి మరియు మార్కెటింగ్ సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, యడ్ల జగన్మోహన్ రెడ్డి, సివిల్ సప్లై డిటి స్వప్న,పిఏసిఎస్ సీఈఓ ఆంజనేయులతో పాటు సంఘ సభ్యులు, సొసైటీ సింబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు

### చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట మే 14 (సూర్య మేర్ న్యూస్): ఇండియా కూటమి బల పర్చిన కాంగ్రెస్ మహ బూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మెజార్టీ కోసం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి సార. ధ్యంలో నిరంతరం శ్రమించిన ప్రాణ సమానమైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ సీనియర్ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు, యువతీ యువకులకు, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటరు మహాశయులకు, పేరుపేరునా కాంగ్రెస్ పక్షాన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలో చెన్నారావుపేట మండలంలో సోమవారం జరిగిన మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం సౌకర్యాలు కల్పించిన రెవెన్యూ, పోలీసు, మండల ప్రజా పరిషత్, ఇందిరా క్రాంతి పథం, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి



### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 14 (మేజర్ న్యూస్): స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఈవిఎం యంత్రాలను ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీడిఏ పిఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను



తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మరో సారి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

### బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత

మహబూబాబాద్, టౌన్, మే14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎంపీ కార్యాలయంలో ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి. రవీందర్ రావు, సత్యవతి రాథోడ్ లతో కలసి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరో సారి విజయం సాధించడం ఖాయమని ఎన్నికలలో పోలైన ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి అనుకూ లంగా పడ్డాయని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో కాంగ్రెస్ పై ప్రజల్లో అసంతృప్తి ఉందని ,బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాయన్నారు. పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేసిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , జడ్పీ చైర్ పర్సన్ బిందు, మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, బాణోత్ రవి కుమార్, గద్దె రవి, చిట్యాల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మరాయిని పహాడ్‌లో శతావత్సర గ్రామాభిర్భావ జూబ్లీ వేడుకలు...!

## నేటి నుండి మూడు రోజులపాటు గ్రామంలో ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలు

## వేడుకలకు పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయం సిద్ధం



చెన్నారావుపేట మే 14 (సూర్య మేజర్ న్యూస్): శతావత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలకు మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామం సిద్ధమైంది. నేడు 15 న బుధవారం, 16న గురు వారం, 17న శుక్రవారం మూడు రోజులపాటు తిమ్మరాయని పహాడ్ గ్రామంలో శతావత్సర గ్రామ నిర్మాణ జూబ్లీ వేడుకల ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామంలోని పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు బుధవారం 15న తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకు గ్రామస్తులకు, అతిథులకు, బంధుమిత్రులకు గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద సమిష్టి భోజనం ఏర్పాటు చేసినట్లు విచారణ గురువు, ఫాదర్ తుమ్మ యాగారెడ్డి తెలిపారు. అలాగే సాయంత్రం 5:30 గంటలకు గ్రామంలో మరణించిన వారి ఆత్మల నిత్య విశ్రాంతి కొరకు సమిష్టి బలి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 16న గురువారం సాయంత్రం 5:30 గంటలకు దేవమాత స్వరూపంతో గ్రామ పురవీధుల్లో ప్రదక్షిణ, కొవ్వొత్తుల సమర్పణ, దివ్య ప్రసాద ఆశీర్వాదము, రాత్రి 8:30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామ మహిళలచే కోలాటం, తదుపరి పునీత రాయప్ప నృత్య నాటక రూపకం గ్రామస్తులచే ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 17న శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పీఠాధిపతులచే శతావత్సర గ్రామాభిర్భావ మహోత్సవ కృతజ్ఞత బలి పూజ, సమిష్టి దివ్య బలి పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు, మహా శ్రేష్ఠులు కార్డినల్ పూల అంతోని, సహార్చకులు వరంగల్ పీఠాధిపతులు డాక్టర్ ఉడుముల బాల, నెల్లూరు పీఠాధిపతులు ఎం.డి. ప్రకాశం, గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య, ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్, నల్లగొండ పీఠాధిపతులు కరణం ధమన్ కుమార్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇతర గురువులచే దివ్య బలి పూజ సమర్పించడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం 5:30 గంటలకు పునీత రాయప్ప స్వరూపంతో గ్రామ పురవీధులలో ప్రదక్షిణ అనంతరం ఆశీర్వాద ప్రార్థన, రాత్రి 8:30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.





### శతావత్సర గ్రామావిర్భావ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి...



తుమ్మ యాగారెడ్డి, విచారణ గురువు, పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయం చర్చి ఫాదర్. నేడు బుధవారం నుండి 17న శుక్రవారం వరకు మూడు రోజులపాటు తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో శతావత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడి పెద్దలు, విశ్వాసులు, మత వాసులు, బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు శతావత్సర గ్రామావిర్భావ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.



### క్రికెట్ మైదానంగా ఎండిన ఊర చెరువు...!

చెన్నారావుపేట మే 14 (సూర్య మేజర్ న్యూస్): ఎండిన ఊర చెరువే గ్రామంలోని యువకులు, విద్యార్థులకు క్రికెట్ మైదానంగా మారింది. మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులోని ఊర చెరువు ఎండల ప్రభావంతో నీటి సామర్థ్యం పూర్తిస్థాయిలో తగ్గి పోయి ఎక్కడికక్కడ ఎండిపోయింది. దీంతో వేసవి సెలవులు కావడంతో గ్రామంలోని యువకులు, విద్యార్థులకు ఎండిపోయిన చెరువే క్రికెట్ మైదానంగా మారింది. మంగళవారం యువకులు, విద్యార్థులు ఎండిపోయిన ఊర చెరువు వద్ద క్రికెట్ ఆడుతున్న దృశ్యాలను 'సూర్య మేజర్ న్యూస్' క్లిక్ మనిపించింది.



# అనుమతులు ఒక చోట... తవ్వకాలు మరోచోట

కన్నాయిగూడెం,మే14(మేజర్ న్యూస్ సూర్య): గోదావరిలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. మండలంలోని ఏటూరు గ్రామంలో కొందరు అమాయక రైతులను అడ్డం పెట్టుకుని పట్టా భూముల్లో ఇసుక మేటలు వేశాయని ప్రభుత్వానికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. టీఎస్ఎండీసీ, మైనింగ్ నుంచి నుంచి అనుమతులు దేవుడెరుగు. సోమవారం రోజున అధికార యంత్రాంగం అంతా పార్లమెంట్ ఎన్నికల్లో బిజీగా ఉన్నది చూసిన ఇసుక కాంట్రాక్టర్ మండల అధికార పార్టీ నాయకుల సహాయసహకారాలతో ఇసుకాబకాసురులు ఆదివారం అర్ధరాత్రి సుమారు 10మీటర్ల వరకు ఇసుక తవ్వకాలు చేపట్టారు.అసలు ఇసుక క్వారీకి అనుమతులు ఉన్నాయా, టీఎస్ఎండీసీ,మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను పరిశీలన చేసి మండల రెవిన్యూ అధికారులు ప్రొసిడింగ్ ఇచ్చారా అని అనేక ప్రశ్నలు వినబడుతున్నాయి..ఏటూరు గ్రామంలో అనుమతులు ఉన్న చోట కాకుండా రెవిన్యూ భూముల్లో ఇసుక తవ్వకాలు చేస్తున్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో తవ్వకాలు చేపడుతున్న ప్రదేశానికి వెళ్లి చూడగా సుమారు 10నుంచి 15మీటర్ల వరకు నది గర్భాన్ని తవ్వినట్లు స్థానికులు మీడియాకు తెలపడం జరిగింది. ప్రైవేట్ వ్యక్తుల వ్యక్తుల ద్వారా మీడియా రావడం తెలుసుకుని గుట్టుచప్పుడు కాకుండా వాహనాలను వదిలేసి వెళ్లడం జరిగింది. ఏటూరు గ్రామంలో ఇసుక అక్రమ తవ్వకలపై మండల రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా రేపు వస్తాం, ఎల్లుండి వస్తాం అని చెప్పినట్లు సమాచారం.








# తొర్రూర్ రెడ్డి గార్డెన్స్‌లో మదర్స్ డే ఉత్సవాలు

### వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

### ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి




తొర్రూర్ మే 14 మేజర్ న్యూస్ మేజర్ న్యూస్ (సూర్య ): తొర్రూర్ పట్టణ కేంద్రంలోని రెడ్డి గార్డెన్స్ లో వెటా సంస్థ ఫౌండర్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకల సందర్భంగా మాతృ మూర్తి అందరికి సన్మాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మాట్లాడుతూ అమ్మలందరినీ ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది వెటా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశాం పాలకుర్తి నియోజకవర్గం లో కూడా సేవలు చేస్తున్నామని గుర్తు చేశారు. గ్రీస్. లొరియా అనే దేవతను మదర్ ఆఫ్ గాడ్స్ గా భావించి ఏడాదికి ఒకసారి నివాళులర్పించేవారు 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్ లో తల్లులకు గౌరవంగా మదరింగ్ సండే వేడుకలు ఉత్సవాన్ని జరిపేవారు అని గుర్తు చేశారు. 1872లో



జూలియా వార్డ్ హోవే అనే మహిళ అమెరికాలో తొలిసారిగా ప్రపంచ శాంతి కోసం మదర్స్ డే నిర్వహించాలని ప్రతిపాదించారు అదేవిధంగా అన్న మేరీ జర్విస్ అనే మహిళ మదర్స్ ఫ్రెండ్షిప్ డే జరిపేందుకు ఎంతో కృషి చేసిందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు అమ్మలు అమ్మమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# నాపై దుష్ప్రచారం చేయడం మానుకోండి



### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

గూడూరు మే 14 మేజర్ న్యూస్ (సూర్య ) నాపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 51 బూత్ ల లో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ తను గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని మండలంలో నీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరించా నని కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశానుసారంగా పనిచేస్తూ తనపై గత ప్రభుత్వాలు ఎన్ని వత్తిడీలు తీసుకొచ్చినా కూడా పలుమార్లు ఎలక్షన్లలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ తరపున తన ఆధ్వర్యంలో సర్పంచుల ఎంపీటీసీలను వార్డు మెంబర్లను ను గెలిపించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని గతంలో గూడూరు టౌన్ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలని ఇతర పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నామని కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలను పాటిస్తూ క్రమశిక్షణగా మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకుంటూ వచ్చిన తనను కొందరు కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కొందరు నాయకులు తనను అదేపనిగా నిందిస్తూ ఆధారాలు లేని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఎవరి వద్ద అయినా తాను కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని తాను చర్చకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నాను ఇకనైనా తనపై దుష్ప్రచారం చేయడం మానుకోవాల నీ ఐకమత్యంగా కలిసికట్టుగా పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు,అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కన్నబోయిన వెంకన్నలు మాట్లాడుతూ తాము 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని తమకు ఇతర పార్టీల వారు ఎన్ని ఆశలు చూపించిన ఎన్ని వత్తిడులు చేసిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నామని ఈమధ్య కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ఇద్దరు నాయకులు తమను అవమాన పరుస్తూ తమతో తిరిగిన కార్యకర్తలను చులకనగా చూస్తున్నారని ఇకముందు ఇదేవిధంగా వ్యవహరిస్తే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తాము ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు తెలియజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులలో విభేదాలు ఉండడంవల్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వత్తిడి ఏర్పడుతుందని వర్గ విభేదాలు లేకుండా ఐకమత్యంగా అందరం పనిచేస్తే మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పెసరు శివ. చల్ల వెంకట్రెడ్డి, కుమార్, శివ, మునేష్,పెద్దకాసు కుమారస్వామి,అన్న వెంకన్న,ఒగ్గుల విజయ్,సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ, బొప్పిడి చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యులు హెచ్ శివ, భద్ర సింగ్, బండారి యుగేందర్, వీరన్న, చిరంజీవి, జానీ రమేష్ లు పాల్గొన్నారు.

## నాగేంద్రుడికి పుష్పమాల సేవ



గీసుగొండ మే14 మేజర్ న్యూస్ సూర్య : మండ లంలోని ఊకల్ హావేలి లోని శ్రీనాగేంద్ర స్వామి ఆలయంలో వ సంత ఋతువు పురస్క రించుకుని వైశాకమాసం, శుక్లపక్షం ,షష్టి సంద ర్భంగా స్వామి వారికి విశేషమైన అభిషేకం ,అర్చన పుష్ప మాల సేవ చేయడం జరిగిం దని, భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు ,శ్రీహర్ష లు తెలిపారు.

## దొరికిన బర్రెల దొంగ

### పరారీలో ముగ్గురు

### మహిళను స్తంబానికి కట్టేసిన స్థానికులు



నర్సంపేట మే 14 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని సర్వాపురంలో వేము ని స్వామికి చెందిన తన నాలుగు బర్ల ను ప్రతి రోజు ఇంటి ముందు క ట్టేసి ఉంచుతున్నాడు. అ యితే పట్టణానికి చెందిన నలు గురు దొంగలు సో మవారం అర్ధరాత్రి వా టిని తరలిస్తుండగా శబ్దం రావడంతో చుట్టుపక్కల వాళ్ళు చూసి బర్లను ఎవరో కొట్టుకెళుతున్నారని కేకలు వేశారు. అప్పుడు ఇంటి యజమాని, బంధువులు లేచి వారిని వెంబడించడం తో ముగ్గురు వ్యక్తులు తప్పించుకుపోగా,ముఠా లోని ఒక మహిళ ని దొరకపట్టి స్థంబానికి కట్టేశారు.గ్రామస్తులు ఆ మహిళ ని అడుగగా కొత్తగూడ, ఖానాపురం మండలాల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుండి బర్లను తీసుకొచ్చి కోసి అమ్ముతున్నట్లు ఆమె తెలిపిందని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి

## బియ్యం వితరణ

మంగపేట, మే 14, సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీలో గల బీసీ కాలనీలో ఇటీవల రెడ్డి నారాయణ తల్లి మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి, 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో తిమ్మంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్, దంతనపల్లి నరేందర్, గాదె శ్రీనివాసచారి, కోరం సంతోష్, కోరేం మోహన్ రావు, శానం నరేందర్, ముప్పారపు సందీప్, కేక్కెం జగదీష్, జిమిడి నాగేష్, లోడిగ మధుకర్, భుక్యా రతన్ సింగ్, ఎర్రంసింగ్ వెంకయ్య, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ మరియు భీమ్ సింగ్, పెద్ద మల్ల కొండలరావు, మద్దిరాల నరసింహమూర్తి, దుర్గం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారీ మెజార్టీతో బలరాం నాయక్ గెలవడం ఖాయం



## గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు చిట్ట వెంకన్న

గూడూరు మే 14 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుస్తారని గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న అన్నారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఆయన జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు మానుకోట శాసనసభ్యులు మురళి నాయక్ ఆదేశానుసారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు సోమవారం రోజున జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీ సొంతం చేసుకోబోతున్నారని అన్నారు రాష్ట్రంలోని మొదటి స్థానంలో వచ్చే అవకాశం ఉందని అదేవిధంగా ఎన్నికలకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముఖ్య నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మరి ముఖ్యంగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గూడూరులో ఏడువేల పై చిలుకు ఓట్ల మెజార్టీ రావడం జరిగిందని మరి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి దానికి కారణము మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మీద ప్రజల నమ్మకం ముఖ్యంగా మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మానుకోట శాసనసభ్యుడు మురళి నాయక్ గూడూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్లే జరిగిందని అన్నారు వారిపై ఉన్న నమ్మకంతో మరియు మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ గతంలో ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధికి నిన్నటి పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు మరొకసారి పార్లమెంట్ ఎన్నికల కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వివిధ హోదాలో నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి , మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి అగ్రెమ్ వీరస్వామి, గూడూరు టౌన్ అధ్యక్షులు , రాస మల్ల యాకయ్య, మండల నాయకులు బోయినపల్లి సతీష్ రావు, చీకటి శ్రీనివాస్, పూజారి శంకర్ ,గూడూరు మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, గుండెంగ మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, మండల సీనియర్ నాయకులు సమ్మెట శ్రీనివాస్ గౌడ్, బుర్ర జోగయ్య గౌడ్, సూర గంగయ్య, సూర శ్రీనివాస్ ,ధారావత్ కిషన్ తదితరులు యి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ప్రముఖ పర్యావరణ పరిరక్షకులు కాజీపురం దామోదర్

హనుమకొండ టౌన్, మే14, మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ భరత్ నగర్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం పర్యావరణ పచ్చదనం, పర్యావరణా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పర్యావరణ పరిరక్షకులు కాజీపురం దామోదర్ హాజరై మాట్లాడుతూ సృష్టిలోని పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలి అంటే మన వంతు బాధ్యత ఎంతో ముఖ్యం కావున మన ప్రతి ఇంట్లో ఒక మొక్కను నాటాలి అది ఇన్ని ఇతరులకు చెప్పాలి దానిలోని అవగాహనను తెలియపరచాలి మొక్కను నాటడం వలన మనమే కాకుండా మన తరతరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటూ వాతావరణం కలుషితం కాకుండా ఉంటూ మన ఆరోగ్యాలు కూడా బాగుంటాయని తెలియపరిచారు ఈ విధంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళలకు పర్యావరణ గురించి అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఏడు చెట్లు పెంచాలి అని సూచించారు. ప్రతి ఇంటి పరిశుభ్రత పాటించాలని సూచించారు. మొక్కలను పెంచడం చెట్లను పెంచడం మన భావితరాల జీవితాలకు మంచి ఆరోగ్యం కల్పిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు కవిత, లలితా, మాధవి, శ్రీజ, హరిణి, శ్వేతా, కల్పన, అపర్ణ, దివ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్



వెంకటాపురం నూగూరు మే 14 మెజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం సమీపంలో ఉన్న గోదా వరి నది నుంచి ఇసుకను అక్ర మంగా రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి తహ సిల్దార్ కార్యాలయానికి తరలించి నట్లు వెంకటాపురం తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్ వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు మండల రెవెన్యూ అధికారులు 4 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో బీఆర్ఎస్ నేత మృతి



చిట్యాల, మే 14 మేజర్ న్యూస్: మండలంలోని చైన్ పాక తాజా మాజీ సర్పంచ్ రేణికుంట్ల స్వరూప భర్త బీఆర్ఎస్ నాయకుడు రేణుకుంట్ల సదానందం అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళ వారం జెడ్పిటిసి గొర్రె సాగర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సదానందం కస్మతుగా మృతి చెందడం బాధాకర మన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, పుట్టపాక మహేందర్, పల్లె శేశిదర్ రెడ్డి తదిరులు ఉన్నారు.

## చేతబడి చేస్తున్నారన్న నెపంతో దంపతులపై దాడి



కొత్తగూడ, మే, 14 (మేజర్ న్యూస్ (సూర్య): మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అంటారు. అయినా సరే.. ఇప్పటికీ గ్రామాల్లో మూఢ నమ్మకాలు పోవడం లేదు. ఏదో ఒక మూల తమపై చేతబడి చేస్తున్నారనో.. మంత్రాలు జపిస్తున్నారనో దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలుబెల్లిలో చేతబడి చేస్తున్నారన్న నెపంతో దంపతులపై దాడి జరిగింది. యుగంధర్-రాధిక దంపతులు మంత్రాలు చేస్తున్నారని ఇంట్లోకెళ్లి మరీ లక్ష్మి నర్సు, కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బాధితులకు గాయాలవగా.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబంనికి అండగా మేముంటాం



ఖానాపూర్ మే 14, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ లో తోటి క్రీడాకారుడు మొర్రి బిక్షపతి వడదెబ్బతో అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి వారికి ఎవరికి తోచిన విధంగా తోటి క్రికెట్ క్రీడాకారులు డబ్బులు జమ చేసుకుని 125 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డబ్బులు ఇచ్చిన వారు మోకాళ్ళ వెంకన్న, దేషాబోయిన కుమార్, ముద్దంగుల సురేష్, గుగ్గిల్ల మహెందర్, సాట్ల పర్సరాములు,వెంగళ ముఖేష్, ఓడపెల్లి విక్రమ్, బొంతాల శ్రీను, నిమ్మల రమేష్, అంగిరెకుల కుమార్, బస్నాబోయిన యకాయ్య, ముద్దంగుల సంపత్, కొల ప్రశాంత్, తోట రాజు, మటేటి శ్రీనాథ్, కొల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు



## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 14 , మేజర్ న్యూస్: ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం వరంగల్ పార్లమెంట్కు జరిగిన ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీయంలను భద్రపర్చిన స్ట్రాంగ్స్ రూంలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భద్రత ఏర్పాట్ల సంబంధించి సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూడంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారని, ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ముంచినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలు సాయుధ రక్షణలో ఉంటుందని, సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించ బడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్జోన్ డిసిపి సీతారాం, అదనపు డిసిపిలు సురేష్కుమార్, సంజీవ్, ఏసిపిలు దేవేందర్, అనంతయ్య, ఇన్స్పెక్టర్లు పులిరమేష్, సతీష్, ఆర్.ఐ స్పర్జన్రాజ్ లు పాల్గొన్నారు.

## 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నా

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 14, మేజర్ న్యూస్ : 50 వేల ఓట్ల మెజార్టి తో గెలుస్తున్నట్లు బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ మోడిని బలపర్చడానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా , హైదరాబాద్ , బెంగుళూరు నుండి వచ్చి నాకు ఓటు వేశారని చెప్పారు. ప్రజలను ప్రలోభ పెట్టినా కూడా వాళ్లు నా వైపు ఉన్నారని పేర్కొన్నారు. నన్ను చూస్తే కాంగ్రెస్ వాళ్లకు వెన్నులో వణుకు పుడుతుందని తెలిపారు. పోలింగ్ జరుగుతున్న కూడా ఓట్ ఫర్ కాంగ్రెస్ అని సోషల్ మీడియా లో ప్రచారం చేశారని చెప్పారు. బిజేపి పూర్వ వైభవం రావాలని కసి తో మా క్యాడర్ పని చేశారని, సైలెంట్ ఓటింగ్ నాకే మొగ్గు చూపుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలువబోతున్నామని తెలిపారు. సమావేశంలో వరంగల్ పార్లమెంట్ ప్రభారి డాక్టర్ వి. మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ప్రశాంతంగా

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

### వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో

### 68.86 శాతం పోలింగ్ నమోదు

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్, 14 మే , మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సగటున 68.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మొత్తం 18,24,466 మంది ఓటర్లకు గాను 12,56,301 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 6,29,512 ఉండగా, పురుష ఓటర్లు 6,26,704 మంది, ఇతరులు 85 మంది ఓటు వేశారని తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలైన ఓటింగ్ ను పరిశీలిస్తే, స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్ లో మొత్తం 2,54,110 మంది ఓటర్లకు గాను 2,00,158 ఓటర్లు (78.77 శాతం) ఓటు హక్కు వినియోగించు కున్నారని, పాలకుర్తి అసంబ్లీ సెగ్మెంట్ లో 2,55,524 మంది ఓటర్లకు గాను 1,82,515 ఓటర్లు (71.43 శాతం), పరకాల అసంబ్లీ సెగ్మెంట్ లో 2,22,383 మంది ఓటర్లకు గాను 1,70,916 ఓటర్లు (76.86 శాతం), వరంగల్ పశ్చిమ అసంబ్లీ సెగ్మెంట్ లో 2,83,446 మంది ఓటర్లకు గాను 1,49,320 ఓటర్లు (52.68 శాతం), వరంగల్ తూర్పు అసంబ్లీ సెగ్మెంట్ లో 2,58,495 మంది ఓటర్లకు గాను 1,68,234 ఓటర్లు (65.08 శాతం), వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ లో 2,73,766 మంది ఓటర్లకు గాను 1,97,763 ఓటర్లు (72.24 శాతం), భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్ లో 2,76,752 మంది ఓటర్లకు గాను 1,87,395 ఓటర్లు (67.71 శాతం) తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని కలెక్టర్



వివరించారు. అందరి సహకారంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం లో సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటికపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.

# విద్యార్థుల పక్షాన యుద్ధం చేస్తా

### విద్యార్థి, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తా

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 14, మేజర్ న్యూస్: జీవో 46 రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామిని నెరవేర్చేదాక విద్యార్థుల పక్షాన యుద్ధం చేస్తానని వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం వరంగల్ లోని రిజనల్ లైబ్రరి, సెంట్రల్ లైబ్రరిలను సందర్శించి పోటీ పరీక్ష లకు సిద్ధమవుతున్న పట్టభద్రులను రాకేష్ రెడ్డి కలిసి తనకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబం నుండి వచ్చిన నాకు విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు తెలుసునని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్య లపై పోరాడుతూనే పరిష్కారం దిశగా కృషి చేస్తానని చెప్పారు. అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభ్యర్థి కే ఉయోగం ఉంటుందని, ఆయనకు నిరుద్యోగుల గురించి మాట్లాడేంత అవకాశం ఉందా, ప్రభుత్వాన్ని నిలదీస్తాడా అని ప్రశ్నించారు. ఉద్యోగాల గురించి నిలదీసే అడిగే ఛాన్స్ ఉండదని చెప్పారు . ప్రతిపక్ష అభ్యర్థిని గెలిపిస్తే ఖచ్చితంగా అధికార పార్టీని నిలదీస్తాడని పేర్కొన్నారు. రాబోయే వరంగల్ ఖమ్మం, నల్గొండ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టి తో గెలిపించాలని రాకేష్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




